అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘం నాయకులకు ఘన సన్మానం




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 205 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 21 జులై 2026

## పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

● వర్షాభావంలోనూ పంటరకు ధోకా లేదు ● పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం ● అంజనాపురంలో గోద్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం ● మంత్రి తుమ్మలతో కలిసి ప్రారంభించిన భట్టి



**ఖమ్మం,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు మిగతా2లో...




## మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం...

- చివరి దశకు చేరుకున్న పరీక్షలు
- నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ పనులు
- భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ
- శాస్త్రీయ విధానంతో కాళేశ్వరం బ్యారేజీల పునరుజ్జీవనం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

## నేడు,రేపు కొడంగల్‌లో సిఎం పర్యటన




## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి


- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం..యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు జరుగుతా యని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ మిగతా2లో...

## పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

- వెల్ఫేర్ సొసైటీ సమీక్షలో డిజిపి సివి ఆనంద్



**హైదరాబాద్,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే తెలంగాణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్స్పష్టం చేశారు. డీజీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ సొసైటీ , ఆరోగ్య భద్రత విభాగాల సమీక్ష సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, వాటి పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది జీవన ప్రమాణాలను మిగతా2లో...



## క్షేత్ర స్థాయి పర్యటనలకు పవన్ కళ్యాణ్ దూరం?

మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచే విధి నిర్వహణ

**అమరావతి,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అధికారిక కార్యక్రమాలకు అందుబాటులోకి రావాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పిఠాపురం, పార్వతీపురం మన్యం జిల్లాలోని పెదపెంకి గ్రామం, రాజమహేంద్రవరం మిగతా2లో...

## బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

- పోచారం శ్రీనివాస్ రెడ్డికి గట్టిగా బుద్ది చెప్పాలి
- పార్టీలో చేరిన బాన్సువాడ నేతలకు కెటిఆర్ ఆహ్వానం



**హైదరాబాద్,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాన్సువాడలో కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చినా బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

మిగతా2లో...

## యువతపై లాఠీచార్జీ..స్పందించిన రాహుల్ గాంధీ






## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

**హైదరాబాద్,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు మిగతా2లో...

## జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ


- పరీక్షల నిర్వహణా లోపాలపై ప్రశ్నలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు
- పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత
- దీక్ష విరమిస్తున్నట్లు సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడి



**న్యూఢిల్లీ,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీట్, ఇతర పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన ఓ లేఖను ఆయనకు అందజేశారు. సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా సుమారు మిగతా2లో...

## ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

- ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు
- బాన్సువాడ ఘటనపై స్పందించని ప్రభుత్వం
- నిమ్స్‌లో బాలింతను పరామర్శించిన హరీష్ రావు



**హైదరాబాద్,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నార హరీశ్‌రావు తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్లరక్తకణాలు తగ్గాయి.. కిడ్నీ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్లతో మిగతా2లో...

# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం...

**హైదరాబాద్,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ , నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలు నేల స్వభావం, పునాదులు, కాంక్రీట్ నిర్మాణం, ఇతర నిర్మాణ భాగాలపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించాయని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం ఆ పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని, వాటి ఫలితాలను ఐఐటీ బొంబాయికి పంపించగా, అక్కడ నిపుణులు సమగ్ర పునరుద్ధరణ డిజైన్లను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం డయాఫ్రం వాల్ నిర్మాణం పునరుద్ధరణలో భాగం కావచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని సాంకేతిక నివేదికలను పరిశీలించిన అనంతరమే తుది మరమ్మతుల విధానాన్ని నిర్ణయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ, జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ , కేంద్ర జల సంఘం సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పునరుద్ధరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞులైన ఇంజినీర్ల సేవలను ప్రభుత్వం వినియోగిస్తోందని, కల్నల్ పరిక్షిత్ మెహ్రా నేతృత్వంలోని సమన్వయ కమిటీ పరీక్షలు, సాంకేతిక ప్రణాళికలను పర్యవేక్షిస్తూ పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పునరుద్ఘాటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాస్త్రీయ పరీక్షలు, నిపుణుల రూపకల్పన, చట్టబద్ధ భద్రతా అనుమతులు పూర్తయిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ కీలక ప్రాజెక్టును శాశ్వత భద్రతతో పునరుద్ధరించి రాష్ట్ర అవసరాలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు.సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు. ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అంద జేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తు న్నామని పేర్కొన్నారు. అజఖీఇ పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ప్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మోరీల్ శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశాం. పెద్దాయన పోచారంను గెలిపిస్తే పోయి పోయి మునిగిపోయే పడవ కాంగ్రెస్ పార్టీలో చేరిండని ఎద్దేవా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరి కుడిదిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నడు. ఈ సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాన్సువాడలో మరోసారి గులాబీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరఫున గెలిచి పార్టీ మారారని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కూడా బాగోలేదని ఆయనకు అర్థమైందన్నారు. ఈ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ మారనని చెప్పిన పోచారం చివరకు మాట తప్పి పార్టీ మారారని ఆరోపించారు. స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. పోచారం తన రాజకీయ భవిష్యత్తును తానే సమాధి చేసుకున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కూడా కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేశారని ఆరోపించారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి కూడా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఏ సభ పెట్టినా కేసీఆర్‌ను విమర్శించడమే సీఎం పనిగా మారిందన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, షాపుల్లో ఎరువుల సంచులు లేకపోతే యాప్‌లో కనిపించినా ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఢిల్లీకి పంపేందుకు సంచులు ఉంటున్నాయని, కానీ రైతులకు మాత్రం అందడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పిల్లర్లు కుంగి 31 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు మరమ్మతులు ఎందుకు చేపట్టలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి ప్రతిరోజూ నీరు కిందకు వెళ్తున్నా పంపింగ్ చేయడం లేదన్నారు. రిజర్వాయర్లు డెడ్ స్టోరేజ్‌కు వెళ్తే ప్రభుత్వం మాత్రం 'కోల్డ్ స్టోరేజ్'లోకి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం అవసరమైతే రక్తమే కాదు ప్రాణాలు కూడా ఇస్తామని బీఆర్ఎస్ ఎప్పుడూ చెప్పిందని కేటీఆర్ అన్నారు.

# క్షేత్ర స్థాయి పర్యటనలకు పవన్ కళ్యాణ్ దూరం?

(మొదటి పేజీ తరువాయి)

పుష్కర ఘాట్ల సందర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అయితే క్షేత్ర స్థాయి పర్యటనల సందర్భంగా జనసమూహం మధ్యకు వెళ్లిన సందర్భంలో శస్త్ర చికిత్స చేసిన భుజానికి ఏ మాత్రం అసౌకర్యం కలిగినా గాయం తిరగబెడుతుందని, అలాంటి పరిస్థితి ఏర్పడితే మరోమారు సరిచేయడం కూడా క్లిష్టతరమవుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఎడమ భుజానికి కూడా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. కనీసం మరో రెండు వారాల పాటు క్షేత్ర స్థాయి పర్యటనలకు దూరంగా ఉండాలని వైద్యులు ఉప ముఖ్యమంత్రివర్యులకు సూచించారు. వైద్యుల సలహా మేరకు క్షేత్ర స్థాయి పర్యటనల షెడ్యూలు మార్చాలని కార్యాలయ అధికారులకు సూచనలు చేశారు.అదే సమయంలో అధికారిక కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి విధులు నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పది నిమిషాల పాటు నడ్డాతో భేటీ అయ్యారు. వారి డిమాండ్లను పరిశీలించి, ప్రభుత్వంలోని సంబంధిత స్థాయిలో చర్చిస్తానని నడ్డా హామీ ఇచ్చారని సౌరవ్ దాస్ తెలిపారు. అయితే.. ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన హామీలు లభించలేదని, డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. జేపీ నడ్డాకు సమర్పించిన లేఖలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర విమర్శలు చేసింది సీజేపీ. నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం లీకేజీ సహా ఇతర పరీక్షల నిర్వహణలో తలెత్తిన లోపాలకు మంత్రి బాధ్యత వహించాలని పేర్కొంది. సీబీఎస్ఈ 12వ తరగతి పోర్టల్ సమస్యలు, సీయూఈటీ పరీక్షల్లో జాప్యం వంటి పరిణామాలు వంటివి కూడా వైఫల్యాలేనని ఆరోపించింది. పరీక్షల వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టడంలో ధర్మేంద్ర ప్రధాన్ విఫలమయ్యారని సీజేపీ పేర్కొంది. ఇకపోతే ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం సోనమ్.. తన దీక్షను విరమించారు. దీంతో గత 23 రోజులుగా ఆయన చేస్తున్న దీక్ష ముగిసినట్లు అయింది. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్, విద్యావ్యవస్థలోని లోపాలు నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారు. జూన్ 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆయన ఈ దీక్ష ప్రారంభించారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ఆయన చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆయన్ని సప్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆయన తన దీక్షను కొనసాగించారు. సోనమ్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఆదివారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

# నేడు,రేపు కొడంగల్‌లో సిఎం పర్యటన

**హైదరాబాద్,జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేటి నుంచి రెండు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఎడ్యుకేషన్ హబ్ పనుల పరిశీలించి, నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు దుద్యాల్ మండలం, హకీంపేట గ్రామంలోని ఎడ్యుకేషన్ హబ్ ను పరిశీలించనున్నారు. సాయంత్రం 5 గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించనున్నారు. రాత్రికి కొడంగల్ లోనే బస చేయనున్న ముఖ్యమంత్రి, బుధవారం 10 గంటలకు స్థానిక నాయకులు, సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ప్రకటించారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మెరుగుపరచడం, వారి కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించేందుకు శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పోలీసు పిల్లల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే జేఈఈ, నీట్‌తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ఉన్నత విద్యను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సిబ్బందికి వివాహ రుణాలు, వైద్య రుణాలు, విద్యా రుణాలు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు, అదనపు కార్పస్ ఇన్సూరెన్స్, వివిధ గ్రాంట్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా సమగ్ర ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు డీజీపీ వివరించారు.

వెల్ఫేర్ సేవలను పూర్తిగా డిజిటలైజ్ చేసి పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని, హోదాల వారీగా వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖకు చెందిన కమర్షియల్ కాంప్లెక్స్‌ల అద్దె రేట్లను పారదర్శకంగా నిర్ణయించి, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లీజుకు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో డీజీ మహేష్ ఎం. భగవత్, ఏడీజీ సంజయ్ జైన్, షహనవాజ్ ఖాసిం, గజరావు భూపాల్, ఉదయ్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్, గోపీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

(మొదటి పేజీ తరువాయి)

బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి పసిగుడ్డులకు ఇన్‌ఫెక్షన్ సోకిందని తెలిపారు. బాలింతల నుంచి పాలు తాగడం వల్ల నీలోఫర్‌లో పసిగుడ్డులు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలింతలు పూర్తిగా కోలుకోకుండా పసిగుడ్డులను ఎవరు చూసుకుంటారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరుగురికి 10వ తేదీన ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11వ తేదీన సిజేరియన్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. థియేటర్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు అంటున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కూడా కారణమని అంటున్నారని అన్నారు. కాలం చెల్లిన మందులు వాడినందుకే ఈ పరిస్థితి వచ్చింటున్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు.

# యువతపై లాఠీచార్జీ.. స్పందించిన రాహుల్ గాంధీ

**హైదరాబాద్:జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాక్రోచ్ పార్టీ సోమవారం చేపట్టిన చలో పార్లమెంట్ యాత్రపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జీ చేసిన విషయం తెలిసిందే. శాంతియుతంగా జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు సాగుతున్న యువతను పోలీస్ బలగాలు అడ్డగించాయి. ఎలాంటి హెచ్చరికలు లేకుండానే వారిపై పోలీసులు లాఠీచార్జీ చేశారు.

ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ తరహా చర్య సరైంది కాదని మండిపడ్డారు.

"యువత చేస్తున్న పనిలో ఏమాత్రం తప్పు లేదని, కానీ ప్రభుత్వం, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు మాత్రం అత్యంత అసహ్యకరమైనది.

విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడం వంటివి ఏమాత్రం సరైన ప్రవర్తన కాదు, ఇది ప్రజాస్వామ్యయుత భారతీయ విధానం కాదు , ఇలా వ్యవహరించడం హేయమైన చర్య," అని రాహుల్ గాంధీ సోషల్ మీడియ వేదికగా ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్





## కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్

**పెనుబల్లి, జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేవాలయాలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు దేవాలయాలలో పలు దొంగతనాలు చేసినటువంటి ముగ్గురు నిందితులు షేక్ జానీ అలియాస్ జానీ షరీఫ్, పేరాల నరసింహారావు అలియాస్ బాబీ, అర్వ ఉదయ్ కుమార్ అను ముద్దాయిలు ఆదివారం 19 న సాయంత్రం సమయంలో ఒక కారు, ఒక మోటార్ సైకిల్ పై దొంగిలించిన వెండి బంగారపు వస్తువులను అమ్ముకోవటానికి తిరువూరు వెళ్తుండగా సీతారామపురం గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో పట్టుకుని పంచుల సమక్షంలో విచారించి వారి వద్ద నుండి క్రైమ్ ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగినది అని తెలిపారు. ముగ్గురు ముద్దాయిలు కూడా పాత నేరస్తులే షేక్ జానీ, అర్వ ఉదయ్ కుమార్ పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు ఉన్నదని అంతే కాకుండా షేక్ జానీ పై కొత్తగూడెం టూ టౌన్, పాల్వంచ, ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఇళ్ల యందు దొంగతనం కేసులు ఉన్నాయని పేరాల నరసింహారావు పై హైదరాబాదులోని ఎల్బీనగర్ ఐదు దొంగతనం



కేసులు ములకలపల్లి, నేలకొండపల్లి, గోకవరం పోలీస్ స్టేషన్ లలో దేవాలయాలలో దొంగతనం కేసులు నమోదైనాయని అన్నారు. అర్వ ఉదయ్ కుమార్ పై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు ఉన్నదని షేక్ జానీ జానీ షరీఫ్, పేరాల నరసింహారావు కలిసి జూన్ 27 న రాత్రి కొత్తగూడెం హనుమాన్ బస్తి లో హనుమాన్ టెంపుల్ లో బంగారపు బొట్టును అపహరించారని తెలిపారు. జూన్ 28 న రాత్రి పెనుబల్లి మండలం ఉప్పల్ చెలక గ్రామయంలో అక్కమ్మ గుడి రామాలయంలో హుండీ మూడు బంగారపు సూత్రాలను, జూన్ 30 న రాత్రి తల్లాడ మండలం అంజనాపురం గ్రామం లో హనుమాన్ టెంపుల్ లోవెండి కిరీటం1, వెండి నేత్రం1, వెండి తమలపాకుల హారం 1, జూన్ 30న రాత్రి కల్లూరు మండలం గనియా తండా గ్రామంలో హనుమాన్ టెంపుల్ లో రెండు వెండి నేత్రాలు దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. షేక్ జానీ, జానీ షరీఫ్ పేరాల నరసింహారావు, బాబీ మరియు అర్వ ఉదయ్ కుమార్ కలిసి జులై 6న రాత్రి వేంసూర్ మండలం లింగపాలెం గ్రామంలోహరి హరి క్షేత్ర దేవాలయంలో బంగారు సూత్రాలు 2, వెండి తమలపాకుల గొలుసు 1, వెండి యజ్ఞోపవీతము 1, వెండి నేత్రాలు 4 వెండి ఉత్తర జంజాలు 2 చోరీకి పాల్పడ్డారని తెలిపారు. జులై 7న అర్ధరాత్రి సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోకవరం గ్రామంలో గంగాలమ్మ గుడిలో బంగారపు నేత్రాలు చిన్నవి 2 పెద్ద నేత్రాలు 2, బంగారపు సూత్రాలు 2 వెండి త్రాడు 1, వెండి ముక్కు పుడక 1 వెండి హారము 1, జూలై 10న అర్ధరాత్రి సమయంలో పెనుబల్లి మండలం బయన్న గూడెంలో వెండి కిరీటం 1 ఇట్టి వాటిని దొంగతనం చేసినారని తెలిపారు. ముద్దాయిల వద్ద నుండి మొత్తం 24 గ్రాముల బంగారం మరియు 1.536 గ్రాముల వెండి వస్తువులను అలానే నేరాలు చేయడాని ఉపయోగించిన ఒక మోటర్ సైకిల్ మరియు ఒక కార్ ను మరియు నేరం చేయడానికి ఉపయోగించిన ఇనుప రాడ్, సుత్తి , కటింగ్ ప్లేయర్ మరియు స్క్రూ డ్రైవర్ లను స్వాదినం చేసుకోవటం జరిగినది అని తెలిపారు. ఇటువంటి దొంగతనాలు మరల జరగకుండా తగిన భద్రత మరియు సీసీ కెమెరా లను ఏర్పాటు చేయవల సిందిగా మండలం లో గల దేవాలయ ఆలయ కమిటీ వారిని కొరనైనది. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ముత్తు లింగం, పెనుబల్లి ఎస్సై వెంకటేష్, కల్లూరు ఎస్సై హరిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిన్నిస్ విజేతలను ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విజేతలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సన్మానం**

**నాచారం టీంమాస్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన విద్యార్థులు**

**బి. మోహన్ కుమారుడు బి. రాము సహా పలువురికి సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం**

**ప్రపంచ స్థాయిలో రాణిస్తున్న యువతను ప్రభుత్వం ప్రోత్సహించాలంటూ ఎమ్మెల్యే డిమాండ్**

**హైదరాబాద్, జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ స్థాయిలో తెలంగాణ ప్రతిష్ఠను చాటిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ విజేతలను ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహకాలు అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో నాచారం టీం మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బి.మోహన్ కుమారుడు బి.రాము బి.గట్టు, బి.భరత్, బి.చెన్నమ్మ, జే.కృత్విక్, బి.యక్షిత్ వర్ధన్, శివచరణ్, శివకుమార్, మాణితేజ ఈ పోటీల్లో పాల్గొని విజయాన్ని నమోదు చేశారు. కార్యక్రమం అనంతరం 45 రోజుల తర్వాత వారికి గిన్నిస్ రికార్డ్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందాయి. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకొస్తున్న యువతను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి నగదు ప్రోత్సాహకాలు, అవార్డులు, శిక్షణ అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ వేదికలపై రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువతలో స్ఫూర్తి నింపవచ్చని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.



# ప్రతి పౌరుడికి సులభ న్యాయం అందించడమే లక్ష్యం

**హనుమకొండలో 'ప్రాజెక్ట్ ప్రాన్' ప్రారంభించిన న్యాయాధికారులు**

**న్యాయ సహాయం, ఫిర్యాదుల పరిష్కారానికి సమగ్ర వేదికగా రూపకల్పన**

**హనుమకొండ ప్రతినిధి,జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలోని ప్రతి పౌరుడికి న్యాయ సేవలు సులభంగా చేరవేయడం, ప్రజా ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం అందించడం లక్ష్యంగా 'ప్రాజెక్ట్ ప్రాన్' (ప్రజా ఫిర్యాదుల అనుబంధ నెట్‌వర్క్) కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధాన జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవల సంస్థ చైర్మన్ శ్రీమతి మంత్రి రామకృష్ణ సునీత, జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ జి. రామలింగం ఆవిష్కరించారు. ఐక్య రాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగంలో నమోదైన జీకేనెక్ట్ సంస్థ, న్యూఢిల్లీకి చెందిన జీకే నామ్ విద్యా, సేవా ట్రస్ట్ సహకారంతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు సహా ప్రతి పౌరుడికి న్యాయ సహాయం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, కౌన్సెలింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గదర్శకత్వం కల్పించడం దీని ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయాధికారులు మాట్లాడుతూ.. ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడంతో పాటు గ్రామీణ స్థాయిలోనే న్యాయ సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు దక్షిణాసియా కమాండర్, అంతర్జాతీయ పోలీస్ కమిషన్ (గ్లోబల్ కమాండ్)కు అనుబంధంగా ఉన్న డాక్టర్ సుప్రియా రత్న కుమార్ గౌడిపేరు మార్గనిర్దేశం చేస్తున్నారు. అలాగే మాజీ ఎన్ఐఏ ప్రత్యేక న్యాయమూర్తి కుతూరు రవీందర్ రెడ్డి, మాజీ జిల్లా జడ్జి సత్తారు రజనీ, సుప్రీంకోర్టు న్యాయవాది సయ్యద్ రిజ్వాన్ సభ్యులుగా ఉన్న న్యాయ సలహా మండలి ఈ కార్యక్రమానికి సహకరిస్తోంది. ఫిర్యాదు నమోదు నుంచి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఆరు దశల విధానంలో సేవలు అందించనున్న ఈ ప్రాజెక్టు ద్వారా న్యాయ సలహాలు, మధ్యవర్తిత్వం, ప్రభుత్వ శాఖలతో సమన్వయం, న్యాయ అక్షరాస్యత కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దివ్యాంగులు, మహిళలు, చిన్నారుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, రాజ్యాంగ హక్కులు, వినియోగదారుల హక్కులు, న్యాయపరమైన పరిష్కార మార్గాలపై ప్రజలకు చైతన్యం కల్పించడం ద్వారా సమాజంలో న్యాయ సాధికారతను మరింత బలోపేతం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంప్రదించవలసిన వారు:హనుమకొండ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్: సాయి ప్రియా ఫోన్: +91 9581303579 Website: www.gknaam.org, Email: gktrust-naam@gmail.com



# బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘం నాయకులకు ఘన సన్మానం



**జమ్మికుంట, జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర కమిటీలో బాధ్యతలు చేపట్టిన నాయకులను, అలాగే నూతనంగా ఎన్నికైన జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిని బహుజన సమాజ్ పార్టీ (దీఎస్పా) నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట పట్టణానికి చెందిన పవన్ మోటార్స్ షోరూమ్ అధినేత ఏ. రాజేంద్ర ప్రసాద్ ఆర్య వైశ్య సంఘం స్టేట్ పొలిటికల్ వింగ్ ఉపాధ్యక్షుడిగా, చందా రాజు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా బీఎస్పీ నాయకులు వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్ ను కూడా ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఎస్పి హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ మూడు దశబ్దాలుగాపాత్రికేయులుగా ఉంటూ ఈ ప్రాంత ప్రజా సమస్యలపై కలమెత్తి గొప్ప విలేకరులుగా సేవలందించారని అభివర్ణించారు. అదే విధంగా ఆర్యవైశ్య సంఘాలలో ఉన్న ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా సేవ చేస్తూనే సమాజ సేవ చేసి ప్రజల మన్ననలను పొందాలని ఆ దిశగా అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పద్మ శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు మారపల్లి మొగులయ్య, గరిగే చంద్రయ్య, మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ సోషల్ మీడియా మీడియా హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కుంకుమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు



**పరకాల, జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వరాలయంలో వారాహి దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన సామూహిక శ్రీ అనఘాష్టమి వ్రతంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ఆదివారం భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కుంకుమేశ్వర స్వామి, వారాహి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా జీవించాలని, రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి నెలకొనాలని దేవుడిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# సేవలను పారదర్శకంగా అందించండి

**● ప్రజావాణిలో వినతుల వెల్లువ గడువులోగా పరిష్కరించాలి ● సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ ● కల్లూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ.. ● వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు**




**కల్లూరు, జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో కల్లూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ వివాదాలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, పింఛన్లు, ఉపాధి, తాగునీటి సరఫరా, విద్యుత్, రహదారులు తదితర ప్రజా సమస్యలకు సంబంధించిన వినతులు పెద్ద సంఖ్యలో అందాయి. ప్రతి వినతిని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల స్వరూపాన్ని తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించిన సబ్‌కలెక్టర్, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రజలకు అందించడం ప్రతి శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 53వ డివిజన్ టీపీసీసీ వార్డ్ అధ్యక్షుడిగా మొహమ్మద్ మేరాజ్ నియామకం...




**కరీంనగర్ జూలై20 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ వార్డ్ అధ్యక్షుల నియామక పత్రాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ 53వ డివిజన్ టీపీసీసీ వార్డ్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొహమ్మద్ మేరాజ్ ను నియమిస్తూ అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజలకు చేరువ కావడం, వార్డ్ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు, దీర్ఘ కాలంగా ఒకే పార్టీలో ఉంటూ పార్టీని నమ్ముకొని కష్టపడి పని చేస్తున్నాను అని మేరాజ్ తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా నియమితులైన వారిని అభినందించి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# కేజ్ వీల్స్‌తో రోడ్డుపై ట్రాక్టర్లు నడిపిన ఇద్దరిపై కేసులు నమోదు

**● ఆర్అండ్‌బీ శాఖ ఫిర్యాదు మేరకు ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించినందుకు పోలీసులు చర్యలు**

**కల్లూరు, జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేజ్ వీల్స్‌ను తొలగించకుండా ఆర్అండ్‌బీ రహదారులపై ట్రాక్టర్లు నడిపి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ డి హరిత తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 19న ఉదయం సుమారు 10:30 గంటలకు బత్తులపల్లి గ్రామ శివారులో పొలంలో దమ్ము పనులు పూర్తి చేసిన అనంతరం ట్రాక్టర్‌కు అమర్చిన కేజ్ వీల్స్‌ను తొలగించకుండా అదే విధంగా ఆర్అండ్‌బీ రహదారిపై నడిపారు. దీంతో ప్రభుత్వ రహదారికి నష్టం కలిగిందని ఆర్అండ్‌బీ ఏఈఈ రవిచంద్ర ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ట్రాక్టర్ నంబర్ TS 04 FC 2367 మరియు దాని డ్రైవర్ రామినేని ముత్తారం పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదే రోజు సాయంత్రం సుమారు 4:30 గంటలకు కప్పలబంధం గ్రామ శివారులో కూడా ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. పొలంలో దమ్ము చేసిన అనంతరం కేజ్ వీల్స్‌ను తొలగించకుండా ఆర్అండ్‌బీ రోడ్డుపై ట్రాక్టర్ నడపడంతో రహదారికి నష్టం కలిగిందని ఆర్అండ్‌బీ ఏఈఈ రవిచంద్ర ఫిర్యాదు చేశారు. దీంతో ట్రాక్టర్ నంబర్ TS 04 FG 3302 దాని డ్రైవర్ వేముల శివ పై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.కేజ్ వీల్స్‌తో ప్రజా రహదారులపై ట్రాక్టర్లు నడపడం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యల వల్ల ప్రభుత్వ ఆస్తికి నష్టం కలుగుతుందని పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై హరిత హెచ్చరించారు.

# అధ్వాన్నంగా స్మశాన వాటిక రహదారి

**నరకప్రాయంగా మారిన అంతిమ యాత్ర**

**మట్టి రోడ్డుపై నిలిచిన బురద నీరు**

**అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

**త్వరగా పనులు పూర్తి చేయాలని ఏటూరునాగారం ప్రజల డిమాండ్**



**ఏటూరు నాగారం,జూలై 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండలంలోని ఓడవాడ సైడ్‌లోని స్మశాన వాటిక మరియు రావణాసుర వధ ప్రాంతానికి వెళ్లే రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. నిత్యం ప్రజలు ఉపయోగించే ఈ దారి పూర్తిగా బురదమయమై, గుంతల రోడ్డుగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సగంలో ఆగిన పనులు కొంతకాలం క్రితం ఒక కాంట్రాక్టర్ ఈ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. అందులో భాగంగా రోడ్డుపై మట్టి పోసి, రెండు మూడు లారీల కంకర కూడా వేశారు. అయితే, ఆ తర్వాత ఏమైందో ఏమో కానీ, పనులను మధ్యలోనే నిలిపివేశారు. అరకొరగా చేసిన పనుల వల్ల, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డంతా బురదగా తయారై చెరువును తలపిస్తోంది. **నరకప్రాయంగా అంతిమ యాత్ర** గ్రామంలో ఎవరైనా మరణిస్తే, వారి మృతదేహాన్ని స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. మోకాల్లోతు బురదలో, జారే ప్రమాదం ఉన్న మట్టి రోడ్డుపై శవయాత్రను కొనసాగించడం అత్యంత ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం చివరి యాత్రకైనా గౌరవప్రదమైన దారి లేకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల స్పందన కరవుఈ సమస్యపై స్థానికులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసినా, సంబంధిత అధికారులు గానీ, సదరు కాంట్రాక్టర్ గానీ స్పందించడం లేదు. పనులను ఎందుకు నిలిపివేశారో సమాధానం చెప్పే నాథుడే కరువయ్యాడని ప్రజలు మండిపడుతున్నారు.ప్రజా డిమాండ్:ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. సగం వదిలేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. ప్రజల ఇబ్బందులను తొలగించి, స్మశాన వాటికకు సులువైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని ఏటూరునాగారం ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు

# నూతనంగా నిర్మించిన రోడ్డు నాణ్యతను పరిశీలించాలి : ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ




**ఉప్పల్ జూలై 20(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్‌మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ సర్కిల్ రామంతాపూర్ ఇందిరానగర్‌లో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యతను పరిశీలించి, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ డిమాండ్ చేసింది.ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ఒంపు లక్ష్మయ్య ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ నుంచి పాపయ్య మిర్చి బండి వరకు నిర్మించిన నూతన రోడ్డుకు వారం రోజులు గడిచినా, నిబంధనల ప్రకారం మట్టితో కట్టలు ఏర్పాటు చేసి నిరంతర వాటర్ క్యూరింగ్ చేయడం లేదని ఆరోపించారు. ట్యాంకర్ ద్వారా కొద్దిసేపు మాత్రమే నీరు పోసి వెళ్లిపోతుండటంతో నీరు వెంటనే ఎండిపోతోందని, దీంతో రోడ్డు మన్నిక తగ్గి త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఇంజినీరింగ్ శాఖ అధికారులు సూచించినప్పటికీ కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని, నాణ్యతపై ప్రశ్నించిన ప్రజావాణి ప్రతినిధులను దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పినా, ఎవరికైనా చెప్పుకోండి, ఏమైనా చేసుకోండి అంటూ నిర్లక్ష్యంగా స్పందించాడని తెలిపారు.కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతపై సాంకేతిక విచారణ నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ విజ్ఞప్తి చేసింది.

# రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఇచ్చిన బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిగా రెవిన్యూ డివిజన్ పై స్పాందిస్తారా లేక మంత్రికి గూఢచారిగానే ఉంటారా..?**

**ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ అవుతే 6మండలాలోని 92000వేల ఎకరాల భూమి 35000వేల మంది రైతుల భూమీసమస్య పరిస్కారం అవుతుంది**

**రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అవుతే దళిత బహుజన మైనార్టీ వర్గాలరైతుల భూములకు రక్షణ ఉంటాది: డా జాడి రామరాజు నేత**



**ములుగు, జూలై 20(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున ములుగు జిల్లా కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ అమోదించక పోవడానికి కారణం ఏమిటో వివరణ ఇవ్వాలాని రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందెల చూడాలని కలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్ లో మెమోరాండం ఇవ్వడం జరిగింది అదేవిదంగా కొంతమంది రాజకీయ నాయకులు రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకుంటున్నా మైదానప్రాంతనాయకురాలుమద్దతుగా ఉండడంవలనే ఆమోదం పొందడం లేదాని అన్నారు అదేవిదంగా నాటి స్థానిక ములుగు ఎమ్మెల్యే నేటి తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదేశాలజారీ చేస్తేనే ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ పై స్పందిస్తారా లేక మంత్రి కి గూఢచారిగానే ఉంటారా అన్నారు నాడు 2023 సెప్టెంబర్ లో బీజేపీ ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ కోసం నిరాహార దీక్ష చేసిసాధించింది బీజేపీ పార్టీ అన్నారు అదేవిదంగా 2023 అక్టోబర్ 7తేది రోజున నాటి ప్రభుత్వం రెవిన్యూ డివిజన్ ప్రకటన చేస్తూ జీవో విడుదల చేసినప్పుడు ఇప్పుడున్నా బి ఆర్ ఎస్ అధ్యక్షులు ప్రజలను నమ్మించడానికి పాలాభి శేఖం చేసి రంగులు పూసుకొని తొడలు కొట్టుకొని ప్రగల్బాలు పలికిన నాయకులు ఇప్పుడు స్పందించక పోవడానికి కారణం ఏమిటన్నారు అదేవిదంగా ఏటూరునాగారం మంగపేట తాడ్వాయి కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండలలో వ్యవసాయం చేస్తున్నా 78వేల మంది సన్న చిన్న కారు రైతులు 1. ఒక లక్ష 90వేల ఎకరాలు భూమి సాగుచేస్తున్నా రైతుల కు సాగు నిరులేక భూములు బీడు పోతున్నాప్పటికీ దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మైదాన ప్రాంతానికి నీళ్లు తరలించుకొని పోతుంటే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎందుకు స్పందించడం లేదన్నారు అందుబాటులో రెవిన్యూ డివిజన్ లేక ఉన్నంత మైన ప్రభుత్వఅధికారులు అందుబాటులో లేక పోవడం వలన సంత్సరానికి చట్టాల పేరుతో దళిత బహుజన వర్గాల రైతుల 1000 ఎకరాలభూమి భూకబ్జాకు గురివుతుందన్నారు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అవుతే పోడుకొట్టుకొని సాగు చేస్తున్నా 92 వేలఎకరాల భూమి 35000వేల మంది రైతులసమస్య పరిస్కారం అవుతుందాని అన్నారు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందిన తర్వాత ఈ ప్రాంతం లో దళిత బహుజన మైనార్టీ వర్గాల భూములు కబ్జాలకు గురి కాకుండా ఉంటాయని అన్నారు

అదేవిదంగా ఈ ప్రాంతం లో ఉన్నా బిఆర్ఎస్ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం మైదాన ప్రాంత నాయకుల జెండాలు మొయ్యడానికి పాలాభిషేఖం చెయ్యడానికి కాకుండా ఏజెన్సీ ప్రాంత ప్రజలు రైతుల అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు స్పందించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు

# ఏటూరునాగారం ప్రతి శనివారం సంత విజయవంతం చేయాలి

**● పాత బస్టాండ్ కూరగాయల మార్కెట్ వెనకాలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి.. ● గ్రామ కార్యదర్శి వట్టం జనార్ధన్.**

**● విజయవంతానికి వ్యాపారులకు ఆహ్వానం**





**ఏటూరు నాగారం,జూలై 20(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో సంత లేక ప్రజలందరూ చాలా ఇబ్బందిగా పడుతున్నారని కూరగాయలు పండ్ల కోసం చిన్నబోయినపల్లి పసర కమలాపురం వెళుతున్నారని అందుకుగాను ఎటునాగారంలో సంత ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకెంత ఉపయోగపడుతుందని గ్రామ కార్యదర్శి వాసం జనార్ధన్ పిలుపునిచ్చారు. ఎటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించనున్న సంతను విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఎటూరునాగారం గ్రామస్తులు తాడూరి రఘు, పెండ్యాల ప్రభాకర్, నూతి రమేష్, గండేపల్లి నరసయ్య, ఒక బృందంగా ఏర్పడి కమలాపురం వారాంతపు సంతను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడి కూరగాయలు, పండ్లు, ఇతర నిత్యావసర వస్తువుల వ్యాపారులను స్వయంగా కలిసి, ఎటూరునాగారం శనివారం సంతకు వచ్చి వ్యాపారం చేయాలని ఆహ్వానించారు. వ్యాపారులకు అవసరమైన సహకారం అందిస్తామని, ఎటూరునాగారం పరిసర ప్రాంతాల ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని వివరించారు.వ్యాపారులు కూడా ఎటూరునాగారం శనివారం సంతకు రావడానికి సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు.“రైతులకు మంచి గిట్టుబాటు, ప్రజలకు నాణ్యమైన వస్తువులు, వ్యాపారులకు అధిక వ్యాపారం అందించడమే ఎటూరునాగారం శనివారం సంత లక్ష్యం“ అని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రతి శనివారం జరిగే ఈ సంతను ప్రజలందరూ ఆదరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ గురుకుల పాఠశాల & కళాశాలలో దయనీయ స్థితి





**అధికారుల నిర్లక్ష్యంపై పేరెంట్స్ కమిటీ మండిపాటు విద్యార్థుల రక్షణార్థం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఫ్యాన్ల వితరణ**

**మల్లంపల్లి:జూలై 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం (మల్లంపల్లి) వద్ద తాత్కాలికంగా కొనసాగుతున్న) టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారుల ఘోర నిర్లక్ష్యం, ముద్దు నిద్ర వల్లే ఈ దుస్థితి దాపురించిందని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ తీవ్ర అసహనం మరియు ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల గదులలో ఫ్యాన్లు లేకపోవడంతో తీవ్రమైన ఉక్కపోత, విపరీతమైన దోమల కాటుతో విద్యార్థులు రాత్రుళ్లు నిద్రలేక అనారోగ్యం బారిన పడుతున్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న ఉదాసీనతను చూసి చలించిపోయిన పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు అర్షం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని, కమిటీ సభ్యులు రాజేందర్, దుర్గం సమ్మయ్య గార్లు మరియు ప్రముఖులు కోడెపాక రాజు, సత్యనారాయణ గార్లు కలిసి తక్షణమే స్పందించారు. పిల్లల బాధలను స్వయంగా చూసి తట్టుకోలేక, అందరూ కలిసి తమ స్వంత ఖర్చులతో సీలింగ్ ఫ్యాన్లను కొనుగోలు చేసి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి అందజేశారు. **గురుకులంలో నెలకొన్న దారుణ పరిస్థితులు – భద్రత కరవు :** మూత్రశాలలు, స్నానాల గదుల లేమి: హాస్టల్‌లో విద్యార్థులకు కనీసం బాత్ రూమ్స్ లేకపోవడం అత్యంత దారుణం. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు బకెట్ చేతపట్టుకుని ప్రాణాలకు తెగించి పక్కనే ఉన్న అడవిలోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. **తలుపులు, కిటికీల కొరత:** గదులకు సరైన తలుపులు, కిటికీలు లేకపోవడంతో అడవి ప్రాంతం నుండి విషసర్పాలు, కీటకాలు లోపలికి వచ్చే ప్రమాదం పొంచి ఉంది. **వేలాడుతున్న విద్యుత్ తీగలు :** ప్రతి రూమ్ లోనూ స్విచ్ బోర్డులు ప్రమాదకరంగా బయటకు వేలాడుతున్నాయి. విద్యార్థులు పొరపాటున వాటిని తాకితే కరెంట్ షాక్ వచ్చే తీవ్ర ముప్పు పొంచి ఉంది. అడవి ప్రాంతంలో ఉన్న ఈ హాస్టల్ పిల్లలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయింది.ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, స్థానిక జిల్లా మాతృమూర్తి, గౌరవ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు మరియు జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్యలపై స్పందించకపోవడం, కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం అత్యంత విచారకరమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు తమ నిద్ర మత్తు వీడి, ఈ అడవి ప్రాంత గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకోకుండా తక్షణమే శాశ్వత వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పట్టించుకోని తరుణంలో విద్యార్థుల క్షేమం కోసం ముందుకు వచ్చి స్వంత నిధులతో ఫ్యాన్లను వితరణ చేసిన పేరెంట్స్ కమిటీ బృందానికి, దాతలకు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

# వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే రైతుల ఆదాయం పెరుగుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**● ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం ● విలువ ఆధారిత వ్యవసాయంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి ● కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం ● రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు 10 లక్షల ఎకరాలకు విస్తరణే లక్ష్యం ● దేశంలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ● ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు లక్ష్యం ● సీడ్ గార్డెన్‌తో దేశానికే ఖమ్మం కేంద్రంగా మారుతుంది ● గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం**

**ఖమ్మం, ప్రతినిధి జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు. దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ. 1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. 1991-92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ. 23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ పరిశ్రమకు అవసరమైన రహదారి మౌలిక సదుపాయాలను టీజీఐఐసీ ద్వారా త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడి రైతులు పండించే పంటలకు స్థానికంగానే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. దీని వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు. రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (+ూఇూ) సుమారు రూ. 17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. ఇటీవల తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ. 9 వేల కోట్ల పెట్టుబడి సాయం జమ చేశామని తెలిపారు. నాగార్జునసాగర్, కృష్ణా జలాలు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్, ఏన్కూరురాజీవ్ లింక్ కాలువల ద్వారా లభించే నీటిని వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని సూచించారు. కొణిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయని, దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పనిచేస్తుండగా, గోద్రెజ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ నాలుగో ఫ్యాక్టరీ అని తెలిపారు. దేశంలో ఇప్పటి వరకు ఆయిల్ పామ్‌కు ప్రత్యేక సీడ్ గార్డెన్ లేకపోవడం గమనార్హమని, గోద్రెజ్ సంస్థ మలేషియా భాగస్వామ్యంతో ఖమ్మంలో దేశంలోనే తొలి ఆధునిక సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. సీడ్ గార్డెన్‌తో పాటు పరిశోధన కేంద్రం, రైతులకు అవగాహన కల్పించే ప్రదర్శన





విభాగాలు, శిక్షణా కార్యక్రమాలు, నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా నేటి నుంచే శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ సమీకృత ఆయిల్ పామ్ కేంద్రం రైతులకు అన్ని విధాలా ఉపయోగపడు తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సందేహాల నివృత్తి, శాస్త్రీయ సాగుపై మార్గదర్శకాలు, నాణ్యమైన మొక్కలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగు మందులు, అవసరమైన సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే ఎకరాకు 15 నుంచి 16 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలల దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల దక్షిణ భారతదేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే ఉత్తమ ప్రత్యామ్నాయమని వివరించారు. ఆయిల్ పామ్ రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న అనేక మంది రైతుల కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడి, వారిపిల్లలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి ఎదిగారని అన్నారు. ఇతర ఏ పంటతోనూ పోల్చలేనంత ఆదాయం ఆయిల్ పామ్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. తాను కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతునేనని గుర్తు చేశారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ విధానమని తెలిపారు. ఏ జిల్లాలోనైనా 10 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు ఉంటే అక్కడే ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను పెంచాలని, అలాగే దిగుమతులపై సుంకాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందన్నారు. ఆయిల్ పామ్ తోటల్లో కంది, పత్తి, పప్పు ధాన్యాలు వంటి అంతర పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చని చెప్పారు. తద్వారా రైతులకు ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఖమ్మం జిల్లా దేశానికే స్ఫూర్తిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. గోద్రెజ్ సంస్థ మరో పరిశ్రమను కూడా ఖమ్మంలో ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధే తెలంగాణ రైతుల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందని, ఖమ్మం జిల్లా దేశంలోనే ఆయిల్ పామ్ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసిందని తెలిపారు. ఆ విజన్‌కు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించామని, ప్రస్తుతం సుమారు 40 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ రంగ ఆర్థిక విలువను 2047 నాటికి 400 బిలియన్ డాలర్లకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 3.36 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, గత మూడు సంవత్సరాల్లోనే 2 లక్షల ఎకరాల కొత్త విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగులోకి రావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. గోద్రెజ్ సంస్థకు ఖమ్మం జిల్లాలో 113ఎకరాల భూమిని కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం సాధ్యమైందన్నారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ నాదిర్ బి. గోద్రెజ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం జాతీయ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణలో మహిళలు మరింత చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైతు కుటుంబాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరింత పెరిగి, దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యం వేగంగా నెరవేరుతుందని పేర్కొన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ దేశ వ్యాప్తంగా ఆయిల్ పామ్ రంగంలో పని చేస్తోందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, దేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ సంస్థల్లో ఒకటిగా గోద్రెజ్ ఎదిగిందని తెలిపారు. భారత్ ఇప్పటికీ వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడుతోందని, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఖమ్మం జిల్లాలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇదే ప్రాంగణంలో త్వరలోనే ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమీకృత ప్రాజెక్టు ద్వారా 700 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కల ఉత్పత్తి కోసం ఖమ్మంలోనే సీడ్ గార్డెన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన నాణ్యత గల నాట్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆయిల్ పామ్ సాగు మరింత విస్తరించేందుకు సంస్థ కృషి చేస్తుందని చెప్పారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ అంజనాపురంలో సమీకృత ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత 30 సంవత్సరా లుగా ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటూ వచ్చారని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభమై, నేడు పూర్తై ప్రారంభోత్సవం జరగడం ఈ ప్రాంత ప్రజల కల సాకారమైన రోజుగా అభివర్ణించారు. గోద్రెజ్ సంస్థ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంత యువత ప్రతిభావంతులు, నైపుణ్యం కలిగిన వారని, వారికి ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సర్పంచ్ లు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయిల్ పామ్ రైతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఉద్యమకారుల సంక్షేమానికి మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి: డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

**ఉద్యమకారుల గుర్తింపు కమిటీతో భేటీలో పలు కీలక సూచనలు అమరజ్యోతి శృతివనంలో వివిధ ఉద్యమ, కుల సంఘాలతో విస్తృత చర్చలు**

**హైదరాబాద్, ప్రతినిధి జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని అమరజ్యోతి శృతివనంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమ సంస్థలు, కుల సంఘాల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు రాములు నాయక్, కోదండ రాము, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శోభన్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గుర్తింపు పొందిన ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 25 లక్షల ఆర్థిక సహాయం, నెలకు రూ. 25 వేల పెన్షన్, అలాగే ప్రత్యేక ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కమిటీకి వినతిపత్రం సమర్పిస్తూ కీలక సూచనలు చేశారు. దీనిపై స్పందించిన కమిటీ సభ్యులు, ఉద్యమకారుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి పరిశీలనకు పంపిస్తామని తెలిపారు. ఉద్యమకారుల



సంక్షేమానికి ప్రభుత్వం సానుకూలంగా చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్ సంఘం) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి. కృష్ణారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య, పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బిలి భరత్ చంద్ర, ఖమ్మం జిల్లా నాయకులు అశోక్ సింగ్, కొట్టే ఉపేందర్, షేక్ యాకూబ్,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు మెంతిన సంజీవరావు, తుడుం దెబ్బ జాతీయ కార్యదర్శి రమణాల లక్ష్మయ్య, వసంతరావు, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి, జూలై 20 (పిసిడబ్ల్యూన్యూస్)** :అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరం రూమ్ నెంబర్ 105 లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.గోదావరిఖని కు చెందిన ఎం. శ్రీలత తనకు నర్సింగ్ రంగంలో విద్యా అర్హత అనుభవం ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ పోస్ట్ ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన గడ్డం పద్మ, కోట ఉషశ్రీ తమ తల్లి పేరు మీద దూళికట్ట గ్రామ శివారు సర్వేనెంబర్ 591 లో ఉన్న ఎకరం 12 గుంటల భూమి తమ చెల్లెలు తమకు తెలియకుండా విక్రయించిందని ఆ పొలాలను తమ పేరు మీద విరాసత్ కింద చేయాలనే కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు .ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగళ్ళ కుమారస్వామి గ్రామపంచాయతీ కార్యాలయం మిగులు పనులు, గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు 2023 నుంచి పెండింగ్ ఉన్నాయని, ఆ నిధులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బొడ్డుపల్లి శ్యామల తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు .ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ




**పరకాల, జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం (NDD)లో భాగంగా సోమవారం రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నులి పురుగుల నివారణ ప్రాధాన్యతను వివరించి ఆల్బెండజోల్ మాత్రలను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ స్వయంగా విద్యార్థులచే మింగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, కలుషిత ఆహారం తినకూడదని నులిపురుగుల కారణంగా పిల్లల్లో ఎదుగుదల మందగించడం, రక్తహీనత, పోషకాహార లోపం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ టి భీమ్ రావు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పరకాల బేకరీల్లో బ్రాండ్ లేని కారా, చేకోడి, బొంది విక్రయాలు..!

## లేబుల్ లేని ఆహార పదార్థాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి:** పరకాల పట్టణంలో నిత్యం వందలాది మంది కొనుగోలు చేసే పలు బేకరీల్లో వినియోగదారుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కారా, చేకోడి, బొంది, మురుకులు, మిక్చర్ వంటి తినుబండారాలను ఎలాంటి బ్రాండ్ పేరు, తయారీ సంస్థ వివరాలు, తయారీ తేదీ, గడువు తేదీ (ఎక్స్‌పైరీ డేట్), బ్యాచ్ నంబర్, పదార్థాల వివరాలు లేకుండా బహిరంగంగా విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆహార పదార్థాల ప్యాకెట్లపై వినియోగదారులకు తప్పనిసరిగా తెలియాల్సిన వివరాలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇవి ఎక్కడ తయారయ్యాయి? ఎప్పుడు తయారు చేశారు? ఎంతకాలం నిల్వ ఉంచారు? నాణ్యత ప్రమాణాలు పాటించారా? అనే ప్రశ్నలకు సమాధానం దొరకని పరిస్థితి ఉందని ప్రజలు చెబుతున్నారు. వినియోగదారులు ఈ విషయంపై బేకరీ యాజమాన్యాలను ప్రశ్నిస్తే, "ఇష్టం ఉంటే కొనండి, లేకపోతే వద్దు" అనే నిర్లక్ష్య సమాధానాలు వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వినియోగదారుల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కొంతమంది వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు. ఆహార భద్రత చట్టాల ప్రకారం విక్రయించే ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై తయారీదారు పేరు, చిరునామా, తయారీ తేదీ, గడువు తేదీ, నికర బరువు, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు స్పష్టంగా ఉండాలి. అయితే పరకాల పట్టణంలోని కొన్ని బేకరీల్లో విక్రయిస్తున్న కారా, చేకోడి, బొంది వంటి పదార్థాలకు ఈ వివరాలు కనిపించడం లేదని వినియోగదారులు చెబుతున్నారు.గతంలో నెలకోసారి లేదా కొద్ది నెలల వ్యవధిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు బేకరీలు, హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాణ్యతలేని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం అలాంటి తనిఖీలు కనిపించడం లేదని ప్రజలు అంటు న్నారు. దీంతో "పరకాల పట్టణంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారా? లేక తనిఖీలు పూర్తిగా నిలిచిపోయాయా?" అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల కొందరు వ్యాపారులు నిబంధనలను పట్టించుకోకుండా నాణ్యతలేని, వివరాలు లేని ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇటువంటి ఆహార పదార్థాలు చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారికి ఆరోగ్యపరమై_న సమస్యలు కలిగించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అందువల్ల సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే పరకాల పట్టణంలోని అన్ని బేకరీలు, స్వీట్స్ షాపులు, ఆహార విక్రయ కేంద్రాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. బ్రాండ్ పేరు, తయారీ వివరాలు, గడువు తేదీ లేని ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నాణ్యత ప్రమాణాలు పాటించేలా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి

- కాలుష్య నియంత్రణకు గ్రీన్ ఎనర్జీయే శాశ్వత పరిష్కారం

**నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ జిల్లా జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రకృతి విపత్తులను తగ్గించాలంటే ప్రతి కుటుంబం తమ ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్ (సోలార్) ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం అశోక్‌నగర్ కాలనీలో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, సమితి రూపొందించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు, పెట్రోల్, సహజ వాయువులు వంటి ఇంధనాలను అధికంగా వినియోగించడం వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని అన్నారు. అయితే సౌర విద్యుత్ ద్వారా ఎలాంటి కాలుష్యం ఉత్పత్తి కాదని, అందుకే దీనిని గ్రీన్ ఎనర్జీ గా పిలుస్తారని పేర్కొన్నారు.ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారం గణనీయంగా తగ్గడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించడం ద్వారా ఆర్థిక ప్రయోజనం కూడా పొందవచ్చని తెలిపారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం సుమారు రూ.80,000 వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు మేయర్ వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు గొట్టేముక్కుల ఉమారాణి వెంకటరమణ, వాసాల రమేష్, వంగల పవన్, కొలిపాక శ్రీనివాస్, మానేరు పర్యావరణ సమితి ప్రతినిధులు తోట లక్ష్మణ్ రావు, గంజి స్వరాజ్ బాబు, కొమురవెల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అజీమ్ ప్రేమ్జీ స్ఫూర్తితోనే పేదరికం దూరం

## - బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

## - విద్యార్థినీలకు అజీమ్ ప్రేమ్జీ స్కాలర్‌షిప్ పత్రాలు అందజేత



**పెద్దపల్లి,జూలై 20 (పిసిడబ్ల్యూన్యూస్):** ఢిల్లీకి మూటలు మోసే నాయకులకు ఇస్తున్న ప్రాధాన్యతలో కనీసం ఒక్క శాతం కేటాయించినా పేద విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష సౌజన్యంతో ఏర్పాటు చేసిన అభినందన సభలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సుల్తానాబాద్ మహిళా కళాశాల, పెద్దపల్లి మదర్ థెరిస్సా ఇంజినీర్ కళాశాల, మంథని రోష్ని డిగ్రీ కళాశాల,సుల్తానాబాద్ శ్రీ వాణి డిగ్రీ కళాశాల,పెద్దపల్లి గాయత్రి డిగ్రీ కళాశాల,పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన దాదాపు 120 మంది విద్యార్థినీలకు అజీమ్ ప్రేమ్జీ స్కాలర్‌షిప్‌ల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత కుబేరుడైన అజీమ్ ప్రేమ్జీ తన సంపాదనలో కొంత భాగాన్ని పేద విద్యార్థుల,ముఖ్యంగా అమ్మాయిల ఉన్నత చదువుల కోసం వెచ్చించడం అభినందనీయమని కొనియాడారు.కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత భాగం పేద ప్రజలకు దారబోసే గొప్ప మనసు ఆయనది అని,పెద్దపల్లి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ వ్యాప్తంగా కాలేజీ యాజమాన్యాలకు చెల్లించాల్సిన రూ.12వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా,హైకోర్టును ఆశ్రయించి యాజమాన్యాలే నేరుగా విద్యార్థుల నుండి వసూలు చేసుకోవాలని ప్రభుత్వం వాదించడం సరికాదన్నారు.బర్లు కాసుకునే కుటుంబాలు,వ్యవసాయ కూలీలు,సన్నకారు రైతుల బిడ్డలు సాంకేతిక,వైద్య రంగాలలో ఉన్నత చదువులు చదవడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతగానో ఉపయోగపడిందని గుర్తుచేశారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి,కేసీఆర్ అద్భుతంగా కొనసాగించిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం భారం మోయలేమంటూ పక్కన పెట్టడం పేద విద్యార్థుల గొంతు కోయడమేనని విమర్శించారు.పేద విద్యార్థుల చదువులను రోడ్డున




పడేసే ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు,ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష,బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు సిరవేణి మీడియా ఇంచార్జ్ ఎండి.మాలిక్ వివిధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి శ్రీనివాస్, రవీందర్, కమలాకర్,కళాశాలకు చెందిన 120 మంది విద్యార్థినీలు,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి ఖండనీయం

● శాంతియుత నిరసనలపై దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, ప్రతినిధి జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో "మార్చ్ టు పార్లమెంట్" పేరుతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీలతో దాడి చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత ఆక్షేపణీయమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ హక్కును కాలరాస్తూ వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమాధానాలు కోరుతూ ఆందోళన చేపట్టిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు, వారిపై బలప్రయోగానికి దిగడం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీఛార్జిలో గాయపడిన వారికి ఎయిమ్స్‌లో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఢిల్లీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

# 'లిల్లా ఘర్, గుసులు ఖానా' లుగా నూతన కట్టడాన్ని బదలాయించండి

- చారిత్రాత్మక వక్ఫ్ భూమిలో 'గుసుల్ ఖానా', 'లిల్లా ఘర్' నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావును కోరిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిఖ్ అలీ





**ఖమ్మం ప్రతినిధి, జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తరతరాల సంస్కృతికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఖమ్మం త్రీటౌన్ ప్రాంతంలోని చారిత్రాత్మక ఈద్గా ఖబరస్థాన్ అభివృద్ధికి, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిఖ్ అలీ కోరారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి, ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు. మతం ఏదైనా మానవీయ విలువలూ, అంతిమయాత్ర పట్ల చూపే గౌరవమూ ఒకటేనని గుర్తు చేస్తూ... ఈ పవిత్ర భూమి సంరక్షణలో ప్రభుత్వం తీసుకునే ప్రతీ అడుగుకూ ముస్లిం సమాజం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. **300 ఏళ్ల చరిత్ర కలిగిన వక్ఫ్ ఆస్తుల రక్షణకు ప్రభుత్వం చొరవ చూపాలి.** 1727లో కుతుబ్‌షాహీ ఆసఫ్‌జాహీ పాలకుల కాలంలో వెలసిన ఈ ఈద్గా, కబరస్థాన్ సుమారు 300 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన పవిత్రమైన వక్ఫ్ ఆస్తి అని సాదిఖ్ అలీ తెలిపారు. అయితే, ఇటీవలి కాలంలో అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలు, కొన్ని ఆక్రమణల వల్ల ఈ చారిత్రాత్మక భూమి రక్షణ ప్రమాదంలో పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేదలు, ముస్లిం మైనారిటీల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న ఈ ఆస్తిని చట్టబద్ధంగా కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. **లిల్లా ఘర్, గుసులు ఖానా' లుగా నూతన కట్టడాన్ని బదలాయించండి**'గుసుల్ ఖానా' పునర్నిర్మాణం, 'లిల్లా ఘర్' కేటాయింపుతో ఎంతో ఉపశమనం. మానవత్వ కోణంలో ఆలోచించి, కష్టకాలంలో ముస్లిం సోదరులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మంత్రికి వివరించింది. **గుసుల్ ఖానా పునర్నిర్మాణం:** మరణించిన వారికి అంతిమ సంస్కారాలకు ముందు పవిత్రంగా చివరిస్నానం చేయించే 'గుసుల్ ఖానా'ను కొత్త భవన నిర్మాణం సమయంలో తొలగించారని, దానిని తిరిగి అదే స్థలంలో నిర్మించడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. **లిల్లా ఘర్‌గా కేటాయింపు :** ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవనాన్ని ముస్లిం సమాజ సేవలకు, ఉచిత వసతి, ఉపయోగానికి అనుకూలంగా 'లిల్లా ఘర్'గా కేటాయించి సహాయం అందించాలని కోరారు. ముస్లిం మైనారిటీల కష్టాలను గుర్తించి, వారి మతపరమైన, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై కూడా సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందని ముస్లిం పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఈద్గాఖబరస్థాన్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, మహమ్మద్ అబ్దుల్ నబీ, ఆరిఫ్, నేలకొండపల్లి మండల అధ్యక్షుడు సుభాన్, కూసుమంచి మండల అధ్యక్షుడు హలీమ్, తిరుమలాయపాలెం అధ్యక్షుడు సయ్యద్ సైదా, హాది తదితర ముస్లిం సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య







**ఖమ్మం ప్రతినిధి, జూలై 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కేకే కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య, కమిటీ సభ్యులు అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ రాములు నాయక్ లను కలిసి తెలంగాణ ఉద్యమకారుల కొరకు పలు సలహాలు సూచనలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్, ఉచిత రైల్వే, బస్సు పాసులు ఇప్పించాలని, హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఉద్యమకారులకు ఇంటి స్థలం కేటాయించాలని, ఉద్యమకారులకు ప్రత్యేకంగా హాస్పటల్ నిర్మించాలని కమిటీకి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భత్తుల సోమయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కల సహకారం మాత్రమే అయినదని, ఇంకా తెలంగాణ పాలనలో ఆంధ్రుల పెత్తనం కొనసాగుతున్నదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అంగిడి బిక్షం, అనంతుల మధు, తునికిపాటి చారీ, రాజేష్ నాయక్, కుక్కల సత్యం, మీగడ రామారావు, ఉల్లంగి పద్మ, కలకోట అరుణ, మంగీలాల్ నాయక్, రామ్మూర్తి నాయకుడు, తుడుం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ముట్టడిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

- బిజెపి నియంతృత్వం విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి
- విద్యార్థుల పక్షాన పోరాడుతున్న సోనంమ్ వాంగ్ చుక్ అరెస్టును ఖండిద్దాం




**ఖమ్మం ప్రతినిధి, జూలై 20 (పిసి డబ్ల్యూ న్యూస్) :** దేశ రాజధానిలో విద్యార్థులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు, సోషలిస్టులు, ప్రజాస్వామ్యంగా, శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు లాఠీ చార్జ్ చేయడం సరికాదని, విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ అసమర్థతతోనే రెండవసారి నీట్–2026 పేపర్ లీకేజీ జరిగిందని, కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని అన్నారు. నీట్ –2026 పరీక్ష మరోసారి అవినీతి, నిర్లక్ష్యం, కోచింగ్ మాఫియా, అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగా విద్యార్థుల శాపంగా మారిందని, నీట్ పరీక్షను నిర్దిష్టంగా నిర్వహించలేకపోయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక పరీక్ష వైఫల్యం కాదని, మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. పారదర్శకత, డిజిటల్, ఇండియా, అమృత కాలం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, విద్యార్థులకు కనీస భద్రతతో పరీక్ష కూడా నిర్వహించలేకపోయిందని విమర్శించారు. 2024లో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమైనప్పటికీ, అప్పట్లో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. అదే నిర్లక్ష్యం ఇప్పుడు మరింత పెద్ద స్కాం మారిందని, ఇది యాదృచ్ఛికం కాదని, పరీక్షా వ్యవస్థను కోచింగ్ మాఫియా, అవినీతి వలయం, కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించిన కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితమన్నారు. దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థుల పక్షాన పోరాడుతున్న సోనమ్ వాంగ్ చుక్ అరెస్ట్ చేసి ఆసుపత్రికి తరలించడం దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధానిలో విద్యార్థులు ప్రజాస్వామ్యమైన వాతావరణంలో విద్యార్థులు పార్లమెంటుకి వెళ్తున్న సందర్భంగా విద్యార్థులపై ధమనకాండను ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాగం లోకేష్, బుర్ర మనోజ్, శివ నాయక్, పవన్, ప్రసాద్, కిరణ్, వెన్నెల, రుతిక, సైనా, శ్రావ్య, సుస్మిత, ఇందు, అశ్వియా, శ్రీనిధి హర్షశ్రీ, హర్షిత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపాలెంలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి.. 22 మందిపై కేసు నమోదు

● రూ.2 వేల నగదు, 52 పేకముక్కలు, 10 బైక్‌లు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం పేకాట, కోడిపందేలపై కఠిన చర్యలు తప్పవని వేంసూరు పోలీసుల హెచ్చరిక ● వేంసూర్ మండల ఎస్సై కవిత

**వేంసూరు, జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో అమ్మపాలెం గ్రామ శివారులోని చెరువు సమీపంలోని ఖాళీ ప్రదేశంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై కవిత ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం సాయంత్రం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో షేక్ మొహిద్దీన్ (వేంసూరు), చింతా వెంకటేశ్వరరావు (వేంసూరు), పూరెటి శ్రీనివాసరావు (మర్లపాడు), పూరెటి శ్రీనివాసరావు (సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, లచ్చన్నగూడెం), షేక్ యాకూబ్ పాషా అలియాస్ బాబు (వేంసూరు)లను అదుపులోకి తీసుకున్నారు. అయితే మహమ్మద్ ఇమ్రాన్ (ఏఆర్‌పీసీ డ్రైవర్), కంచర్ల వెంకటేశ్వరరావు అలియాస్ జయం, శ్రీహరి, ఏసు రాంబాబు, యర్రా శ్రీను, తడికమళ్ల వీరయ్య, వేము మురళి, మహేష్, సలీం, అర్జునరావు, చేగూరు చెన్నారావు, నజీర్, ఫయాజ్, మందుల కృష్ణ, కృష్ణ, పులగం రెడ్డి, చిల్లపల్లి వెంకటనారాయణతో పాటు మరికొందరు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ.2 వేలు నగదు, 10 మోటార్‌సైకిళ్లు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం 22 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా వేంసూరు పోలీసులు హెచ్చరిస్తూ, మండల పరిధిలో ఎవరైనా పేకాట, కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఉద్యమంలో సీపీయూఎస్ఐ పాత్రకు అధికారిక గుర్తింపు ఇవ్వాలి

సిపియుఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గడ్డం శరత్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్, సభ్యులకు వినతి పత్రం అందజేత



**హనుమకొండ ప్రతినిధి, జులై 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీయూఎస్ఐ పార్టీ, దాని అనుబంధ ప్రజా సంఘాలు పోషించిన పాత్రను అధికారికంగా గుర్తించాలని, ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన తమ కార్యకర్తలను తెలంగాణ ఉద్యమ అమరవీరులుగా ప్రకటించి వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గడ్డం శరత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్, సభ్యులకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఉద్యమంలో సీపీయూఎస్ఐ పార్టీ నిర్వహించిన ఉద్యమాలు, ప్రజాసభలు, త్యాగాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలని గడ్డం శరత్ విజ్ఞప్తి చేశారు. 1990ల చివరి దశలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా తమ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ఉద్యమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ముఖ్యంగా 1997లో సూర్యాపేటలో నిర్వహించిన తెలంగాణ మహాసభ ఉద్యమానికి కీలక మలుపు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక నాయకుడు కామ్రేడ్ మారోజు వీరన్న తెలంగాణతో పాటు దళిత, బహుజన హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన నాయకుడని, ఆయన మరణం రాజకీయ హత్యేనని పార్టీ అభిప్రాయపడిందన్నారు. వీరన్న అనంతరం కూడా తమ పార్టీకి చెందిన 145 మంది కార్యకర్తలు ఉద్యమం సందర్భంగా వివిధ ఘటనల్లో ప్రాణాలు కోల్పోయినట్లు వినతిపత్రంలో వివరించినట్లు తెలిపారు. ఉద్యమంలో అమరులైన తమ కార్యకర్తలను తెలంగాణ ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తింపు కమిటీని కోరినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమానికి విశేష సేవలందించిన కామ్రేడ్ మారోజు వీరన్నకు రాష్ట్రస్థాయిలో అధికారిక గుర్తింపు కల్పించాలని, సూర్యాపేట జిల్లాకు ఆయన పేరు పెట్టడంతో పాటు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమాల సందర్భంగా ఉద్యమకారులపై నమోదైన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని, ఉద్యమంలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులతో సమానంగా గుర్తించి నెలకు రూ.50 వేల గౌరవ పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి వినతిపత్రం అందజేసిన వారిలో సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కమిటీ సభ్యులు దైద వెంకన్న, డి.ఎస్.పీ పార్టీ రాష్ట్ర నాయకులు కేడలా ప్రసాద్ పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగానే ఎల్‌నినోను ఎదుర్కోవాలి: డిప్యూటీ సీఎం భట్టి

- క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనానికే జిల్లా సమీక్షా సమావేశాలు
- అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టాలి
- వర్షపాతం లోటుపై ప్రతి రైతుకు స్పష్టమైన సమాచారం చేరాలి
- గతేడాదిఈ ఏడాది నీటి లభ్యతపై నివేదిక విడుదల చేయాలి
- నాగార్జునసాగర్, పాలేరు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు లేదు
- త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను ముందుగానే సిద్ధం చేయాలి
- రైతు వేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను వివరించాలి
- బోర్ల ఆధారంగా నీటి అధిక అవసరమున్న పంటలు వేయొద్దు
- రాజీవ్ లింక్ కాలువ ద్వారా నీటి తరలింపుపై వెంటనే నివేదిక ఇవ్వాలి




**ఖమ్మం ప్రతినిధి, జూలై 20 (పిసి డబ్ల్యూ న్యూస్) :** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను శాస్త్రీయ అంచనాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు, శాఖల సమన్వయంతోనే సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎల్‌నినో పరిస్థితులు, వర్ష పాతం, త్రాగునీటి లభ్యత, సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల ప్రణాళికలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ ఎల్‌నినో పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. జూలై 15 నాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 35 శాతం వర్షపాతం లోటు నమోదైందని, రైతులు ప్రస్తుతం పత్తి అధికంగా సాగు చేశారని, వర్షాలు వస్తే వరి పంట వేద్దామని చూస్తున్నారని, భూగర్భ జలాలు గలవారు వరి పంట సాగుకు ముందుకు వెళ్తున్నారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. భూగర్భ జలాలు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాబోయే రెండు నెలల్లో మరింత తగ్గిపోతాయని, రైతులు ఎవరు వరి పంట సాగు చేయవద్దని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే జిల్లాల్లో సమీక్షా సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి పారుదల, ప్రణాళిక, వ్యవసాయ, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు కార్యాచరణను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం లోటు ఎంత, దాని ప్రభావం ఏమిటనే అంశాలపై ప్రతి రైతుకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం వద్ద ఉన్న వాస్తవ సమాచారం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత ఏడాది, ఈ ఏడాది నీటి వనరుల లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితిపై వివరాలతో ప్రణాళిక శాఖ సమగ్ర నివేదిక సిద్ధం చేసి మీడియాకు, క్షేత్రస్థాయి అధికారులకు, రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించిన మేరకు రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించుకోవచ్చో అన్ని సాంకేతిక అవకాశాలను పరిశీలించి తక్షణమే సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో వర్షపాతం పరిస్థితులు, నీటి వనరుల లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను బట్టి మాత్రమే రైతులు పంటల ఎంపిక చేసుకునేలా క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, పాలేరు ఆయకట్టుకు కూడా సాగునీరు అందుబాటులో ఉండదని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. వాస్తవ పరిస్థితులను దాచకుండా అధికారులు నేరుగా రైతులతో మాట్లాడాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా త్రాగునీటి వనరులు సరిపోని పరిస్థితి ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ వనరులను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే ఒక సంవత్సరం త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. భూగర్భ జలాల లభ్యత ఆధారంగా మాత్రమే పంటల ప్రణాళిక రూపొందించాలని, వరి వంటి నీటి అధిక అవసరమున్న పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. పెసర, మినుములు, కందులు, అలసంద, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను మాత్రమే రైతులు సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశము ఉన్నందున బోర్ల ఆధారంగా వరి సాగు చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిందని, నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇటువంటి తీవ్రమైన కరువు పరిస్థితులు దాదాపు 150 సంవత్సరాలకు ఒకసారి సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి మండల స్థాయి అధికారి అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశముందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరా పై కూడా ప్రభావం పడే అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో బోర్లపై ఆధారపడి నీటి అధిక అవసరమున్న పంటలను సాగు చేయకుండా రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అధికారులు మౌనంగా ఉండకుండా వాస్తవ పరిస్థితులను రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని, సమాచార ప్రసారంలో సమర్థవంతమైన విధానాన్ని అవలంబించాలని సూచించారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏమీ చేయలేదనే పరిస్థితి రాకుండా ముందుగానే స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే అది పూర్తిగా రైతుల సొంత బాధ్యతేనని స్పష్టమైన సందేశం క్షేత్రస్థాయిలో చేరాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాధ్యమైనన్ని ప్రాంతాల్లో గోదావరి బ్యాక్‌వాటర్‌ను ఎత్తిపోసి చెరువులను నింపేందుకు అవసరమైన మోటార్లు, విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఇంజినీర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం గోదావరి నీటిని వినియోగించి చెరువులను నింపగలిగితే వచ్చే వేసవి వరకు త్రాగునీటి అవసరాలను తీర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఖరీఫ్‌లో సాగునీటికి నీరు అందుబాటులో లేని పరిస్థితుల్లో రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించాలనే అంశంపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం వైరా, లంకా సాగర్ జలాశయాలను త్రాగునీటి అవసరాల కోసమే నింపుతున్నా మని, పాలేరు జలాశయంలో కూడా సెప్టెంబర్-2026 వరకు మాత్రమే తాగునీటి నిల్వలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి నీటిని పాలేరు జలాశయానికి తరలించే అవకాశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... రాబోయే మూడు నెలల పరిస్థితులకే పరిమితం కాకుండా కనీసం ఒక సంవత్సరం కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ, వ్యవసాయ, నీటిపారుదల, భూగర్భ జలాల, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో స్థానిక సమాచారాన్ని విశ్లేషించి మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ప్రతి మండలంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి మండలానికి సంబంధించిన ధృవీకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, జిల్లా స్థాయిలో సమగ్ర కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి వర్షపాతం, త్రాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... జూలై 31వ తేదీ వరకు జిల్లాలో పప్పు ధాన్యాలు, అలసంద, కందులు, పెసర వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు జరిగేలా గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటికి ఉన్న అవకాశాలపై స్పష్టమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. సొంత బోర్లు ఉన్న రైతుల వివరాలను సేకరించి, ముఖ్యంగా సత్తుపల్లి ప్రాంతంలో అధికంగా వరి సాగు జరుగుతున్నందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో వరి సాగును నిరుత్సాహ పరుస్తూ కూరగాయల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన విత్తనాలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారం అధికారులకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరా త్రాగునీటి అవసరాల కోసమేనని, సాగునీటి కోసం కాదనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని సూచించారు. ఆగస్టు 1వ తేదీ నుండి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ ఏడాది అదనంగా 8 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మరో 5 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల విస్తరణ లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకపోవడం, భూగర్భ జలాలు కూడా వేగంగా తగ్గిపోతున్న పరిస్థితిని క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిగా వివరించి, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటల ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు, జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ తెలంగాణ జలసిరి, ఎల్ నినో సూపర్ స్థితిలో తీసుకునే చర్యలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్‌వో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఉమ్మడి ఖమ్మం జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ కొండంత భరోసా

**తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**

**ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా చెక్కుల పంపిణీ**

**ఖమ్మం, వైరా, మధిర నియోజకవర్గాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించిన టీడీపీ రాష్ట్ర నాయకులు**

**కార్యకర్త సంక్షేమమే పార్టీ ధ్యేయమని మరోసారి చాటిన తెలుగుదేశం నాయకత్వం**



**ఖమ్మం ప్రతినిధి, జూలై 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాజకీయాలు కేవలం ఓట్లు, పదవుల చుట్టూనే తిరగవు... కార్యకర్తల స్వేదం, త్యాగాల పునాదులపైనే ఏ పార్టీ అయినా నిలబడుతుంది. ఆ విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ, కష్టకాలంలో తమ కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కొండంత అండగా నిలిచింది. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల ఇళ్లకు వెళ్ళి వారి బాధను పంచుకోవడమే కాకుండా, రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందించి మానవీయత చాటుకుంది. మంగళవారం ఖమ్మం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, జాతీయ అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హరికృష్ణ సోమవారం ఖమ్మం జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా నాయకులతో సమావేశమయ్యారు. **బాధ్యతకు ప్రతిరూపం... సభ్యత్వ బీమా!** ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ.. తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. “తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం అంటే కేవలం కాగితాల మీద రాసే పేరు కాదు... అది ఒక పవిత్రమైన బంధం! ప్రయాణంలోనో, పనిలోనో ప్రమాదవశాత్తు ఏ కార్యకర్త అయినా ప్రాణాలు కోల్పోతే, ఆ కుటుంబం వీధిపాలవ్వకూడదన్నదే మా అధినేత నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ల సంకల్పం. వారి ప్రత్యేక చొరవతోనే బీమా మొత్తాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచాం. “ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, జీవితంలోని అత్యంత విషాదకరమైన క్షణాల్లోనూ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని టీడీపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందజేస్తూ, వారి బాధను పంచుకోవడంతో పాటు పార్టీ ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందనే నమ్మకాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ.. సభ్యత్వం అనేది కేవలం నమోదు ప్రక్రియ మాత్రమే కాదని, ప్రతి కార్యకర్త కుటుంబానికి భద్రత, భరోసా కల్పించే సామాజిక బాధ్యత అని అన్నారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పార్టీ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 515 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, కష్టాల్లో ఉన్న కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందనే విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. అంతేకాకుండా మృతి చెందిన కార్యకర్తల పిల్లల విద్యాభ్యాసానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్యా సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రతి కార్యకర్త కుటుంబం ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నదే నాయకత్వం సంకల్పమని వివరించారు. అనంతరం నాయకులు వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తుప్పటి సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. వైరా పట్టణంలో చావా రాధాకృష్ణ కుటుంబానికి కూడా బీమా చెక్కును అందించి ధైర్యం చెప్పారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని మడుపల్లి గ్రామంలో ప్రమాదంలో మృతి చెందిన గుడిపూడి వీరభద్రం కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “కార్యకర్త పార్టీకి వెన్నెముక. కార్యకర్త కుటుంబం బాధలో ఉంటే ఆ బాధ పార్టీదే“ అనే భావనతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందన్నారు. కష్టకాలంలో చేయూతనిచ్చే ఈ బీమా పథకం కార్యకర్తలకు ఆర్థిక భరోసానే కాకుండా, మానసిక ధైర్యాన్ని కూడా అందిస్తోందని పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, వనమా వాసు, గుత్తా సీతయ్య, మల్లెంపాటి అప్పారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కాపా కృష్ణమోహన్, చెరుకూరి చలపతిరావు, కాట్రం స్వామి, తాత సుధాకర్, నాగార్జున శ్రీను, మందపల్లి కోటి, ఆర్.ఎం. వరలక్ష్మి, రామయ్య, రావుట్ల సత్యనారాయణ, చుండూరు రాజరాజేశ్వరి, చలసాని ఝాన్సీ, రజిని తదితరులు పాల్గొన్నారు.

